# కాంగ్రెస్‌కు ఓటేస్తే ఇరవై ఏండ్లు వెనక్కే

## పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి

దోమ, నవంబర్ 20 : ఇరవై నాలుగు గంటల కరెంటు ఇచ్చిన బీఆర్ఎస్ కావాలో మూడు గంటల కరెంటు ఇస్తామంటున్న కాంగ్రెస్ కావాలో మీరే నిర్ణయించి ఓటు వేయండని పరిగి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొప్పుల మహేశ్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని గుండాల, కొత్తపల్లి, దాదాపూర్, మల్లేపల్లి, బట్లసందారం, దిర్సంపల్లి, కొండాయపల్లి, బడెంపల్లి, గంజిపల్లి, గొట్లచెల్కతండా, బ్రాహ్మణపల్లి, పెద్ద తండా తదితర గ్రామాల్లో సోమవారం ఆయన జడ్పీటీసీ నాగిరెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న బీఆర్ఎస్‌ను గెలిపించాలన్నారు. ఎన్నికల తరువాత దాదాపూర్ గ్రామాన్ని కొత్త మండలంగా ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.మాయ మాటలు చెప్పే కాంగ్రెస్‌కు ఓటు వేస్తే తెలంగాణ అభివృద్ధి మరో 20 యేండ్లు వెనక్కి పోతుందన్నారు. మహిళల


గుండాల గ్రామంలో బీఆర్ఎస్ శ్రేణుల భారీ ర్యాలీ


దాదాపూర్ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

అభ్యున్నతిని ఆలోచించిన సీఎం కేసీఆర్ 'సౌభాగ్యలక్ష్మి పథకం' తో 18 ఏండ్లు నిండిన ప్రతి మహిళకు నెలకు మూడు వేల రూపాయలు అందజేసే పథకాన్ని తీసుకువచ్చారని గుర్తు చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని మహేశ్‌రెడ్డి ప్రజ లను కోరారు. ఈ సందర్భంగా బడెంపల్లి గ్రామానికి చెందిన మల్కయ్య 15 మంది అనుచరులతో కలిసి ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరగా నేడు తిరిగిఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి సమక్షంలో సొంత గూటికి చేరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మల్లేశం, రైతు బంధు సమితి కోఆర్డినేటర్ లక్ష్మయ్య ముదిరాజ్, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు రాజిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు గోపాల్‌గౌడ్, కోఆప్షన్ ఖాజా పాషా, యువ నాయకులు కృష్ణారెడ్డి, మచ్చేందర్‌రెడ్డి, కొండారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ గ్రామ అధ్యక్షులు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మోసపోకండి... ఆలోచించి ఓటేయండి

## ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి


దుద్యాల ఎన్నికల సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి

బొంరాస్‌పేట, నవంబర్ 20 : మోసపూరిత వాగ్దానాలు, చుట్టపు చూపుగా వచ్చే నాయకులను నమ్మి ప్రజలు మోసపోరాదని ఎన్నికల్లో ఆలోచించి సంక్షేమం, అభివృద్ధికి పాటుపడే పార్టీకి ఓటు వేయాలని కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం రాత్రి దుద్యాల మండలంలోని దుద్యాల, అల్లికాన్‌పల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వాగ్ధానాలతో ఓట్లు వేయించుకోవాలని చూస్తున్నదని, కర్ణాటకలో ఆ పార్టీ ఇచ్చిన హామీలు ఎంత వరకు అమలవుతున్నాయో ఓసారి ప్రజలు ఆలోచించాలని కోరారు. బీఆర్ఎస్ గెలిస్తేనే అభివృద్ధి, సంక్షేమం ముందుకు సాగుతాయని, లేకుంటే రాష్ట్రంలో అభివృద్ధి ఆగిపోతుందన్నారు. ఐదేళ్లలో నిత్యం ప్రజల్లో ఉంటూ నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశానని, సంక్షేమ పథకాలను ప్రజలకు అందించానన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి రెండవసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని నరేందర్‌రెడ్డి కోరారు. కార్య క్రమంలో దుద్యాల బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చాంద్‌పాషా, పీఏసీఎస్ చైర్మన్ విష్ణు వర్ధన్‌రెడ్డి, బీఆర్ఎస్ తాలూకా యూత్ అధ్యక్షుడు నరేశ్‌గౌడ్, పార్టీ నాయకులు బసిరెడ్డి, కవిత పాల్గొన్నారు.

**కోస్గి:** అన్నివర్గాల అభివృద్దే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన కోస్గి మున్సిపల్‌లోని 6,7,13 వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరిస్తూ కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆనంతరం బీసీ కాలని నుంచి ప్రభుత్వ ఆసుపత్రి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈజీఏస్ స్టేట్ డైరక్టర్ ప్రతాప్‌రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ శ్యాసం రామకృష్ణ, పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు రాజేశ్, జీహెచ్ ఎంసీ మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్, మున్సిపల్ చైర్‌పర్సన్ శిరీష, కౌన్సిలర్లు మాస్టర్ శ్రీను, బాలేశ్,జనార్ధన్ రెడ్డి, బందెప్ప నాయకులు వరప్రసాద్, వెంకట్ నర్సింహులు, వెంకటయ్య, రాము, సాయిలు , విజయ, హన్మంతు, ఎర్ర కిష్టప్ప పాల్గొన్నారు.


బొంరాస్‌పేట: దుద్యాల సభకు హాజరైన ప్రజలు

# ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డిని ఆశీర్వదించండి



గండీడ్, నవంబర్ 20: పరిగిలో ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని ఆయన సతీమణి ప్రతీమారెడ్డి సోమవారం మం డల పరిధిలోని వెన్నాచేడ్‌లో ప్రచారం నిర్వహిం చా రు. ఈ కార్యక్రమంలో జడ్పిటీసీ శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ఈశ్వరయ్య గౌడ్, ఎంపీటీసీ రేణుక, పార్టీ మండల అధ్యక్షుడు పెం ట్యా నాయక్, బల్సుర్‌గొండ సర్పంచు వనజ, మాజీ జడ్పీటీసీ లక్ష్మమ్మ, మాజీ ఎంపీటీసీ రామలింగమ్మ, పీఏసీఎస్ మాజీ చైర్మన్ రాంరెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు మాణిక్యం, నాయకులు మల్లికార్జున్, బూకలి శ్రీను, గంతల రవిందర్, దశరథ్, యూత్ అధక్షుడు వెంకట్‌రాములు, అంబేద్కర్ యువజన సంఘం అద్యక్షుడు గుర్రాల చెన్నయ్య, మాజీ ఉపసర్పంచు గోవిందు, వెం కట్ రాములు, మల్లేష్, సంజీవులు, బాల్‌రాజ్, మన్సూర్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్‌లోకి..



మహ్మదాబాద్ నవంబర్ 20: మండల పరిధిలోని చిన్నాయిపల్లికి చెందిన కాం గ్రెస్ కార్యకర్తలు పార్టీని వీడి బీఆర్ఎస్‌లోకి చేరారు. బీఆర్ఎస్ పార్టీ నాయకుడు మహేశ్‌రెడ్డి వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిం చారు. పార్టీలో చేరిన వారిలో ఒంగూరు చెన్నయ్య, తిరుపతయ్య, కేశవులు, సంకి మల్లేశ్, పంతులు చెన్నయ్య, వెంకటేశ్‌తో పాటు మరో 20 మంది కార్యకర్తలు గులాబీపార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపీపీ ఈశరయ్య గౌడ్, బీఆర్ఎస్ పార్టీ ఉమ్మడి మం డలాల అధ్యక్షులు పెంట్యానాయక్, భిక్షపతి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు వెంకటేశ్, నాయకులు ముక్బుల్, గోపాల్‌రెడ్డి, ఖాసీం పాల్గొన్నారు.

## గ్రామాల్లో గులాబీ ప్రచార జోరు..



పరిగి, నవంబర్ 20: బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలోనే పేదలకు మేలు జరిగిందని పరిగి జడ్పీటీసీ హరిప్రియ, ఎంపీటీసీల ఫోరమ్ మండల అధ్యక్షుడు వెంకట్‌రాంరెడ్డి, ఎంపీటీసీ ఉమాదేవి పేర్కొన్నారు. సోమవారం సుల్తాన్‌పూర్, రాఘవాపూర్ గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల మహేశ్ రెడ్డిని గెలిపించాలని వారు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుల్తాన్‌పూర్ గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షుడు నర్సింహులు, పీఏ సీఎస్ డైరెక్టర్ శ్రీనివాస్, నాయకులు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, వెంకటేశ్, యాద య్య, ఆంజనేయులు, కొప్పు రవి, మాజీ ఎంపీటీసీ కొప్పు కృష్ణయ్య పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం




కొడంగల్, నవంబర్ 20: కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిని గెలిపించుకుంటే నియోజకవర్గం అభివృద్ధి చెందడమే కాకుండా ప్రజా సంక్షేమానికి ఊతం ఉంటుందని గ్రామాల సర్పంచ్‌లు, బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. సోమవారం మండల పరిధిలో పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పర్సాపూర్‌లో సర్పంచ్ సయ్యద్ అంజద్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

## రేవంత్‌కు ఓటమి తప్పదు



బొంరాస్‌పేట, నవంబర్ 20 : కొడంగల్, కామారెడ్డిలలో పోటీ చేస్తున్న పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డికి రెండు స్థానాల్లోనూ ఓటమి తప్పదని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కోట్ల యాదగిరి, మండల ఎన్నికల ఇన్‌చార్జ్ కరాటే రాజు అన్నారు. సోమవారం బొంరాస్‌పేటలో నిర్వహించిన ప్రచారంలో వారు మాట్లా డారు. ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి తనయుడు పట్నం హితీష్‌రెడ్డి బొంరాస్‌పేట, మెట్లకుంట గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శ్రావణ్‌గౌడ్, కోఆప్షన్ సభ్యుడు ఖాజా మైనుద్దీన్, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు మహేందర్, పార్టీ నాయకులు రామకృష్ణ యాదవ్, లచ్చప్ప, మెట్లకుంట సర్పంచ్ నారాయణ, రమణారెడ్డి, రవిగౌడ్, సలీం పాల్గొన్నారు. దుద్యాల మండలం సంద్రకుంటతండాలో మాజీ ఎంపీపీ గోపీనాయక్, బీఆర్ఎస్ నాయకులు టీటీ రాము నాయక్, రాజు నాయక్ ఎమ్మెల్యేకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు.

## బీఆర్ఎస్ హయాంలోనే రైతులకు మంచిరోజులు



కొడంగల్, నవంబర్ 20: రైతు కష్టాలను తెలిసిన సీఎం కేసీఆర్‌తోనే వ్యవసాయ మనుగడ సాధ్యమని బీఆర్ఎస్ పార్టీ కొడంగల్ ఎన్నికల ఇన్‌చార్జి నర్సింహారావు తెలిపారు. సోమవారం మండల పరిధిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ సీఎం కేసీఆర్ వచ్చిన తరువాతే వ్యవసాయానికి ప్రత్యేకత ఏర్పడిందన్నారు. అదేవిధంగా ధరణితో భూములకు భద్రత ఏర్పడటంతో పాటు భూమికి సంబంధించిన రికార్డులు సరళీకృతం కాబడినట్లు పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజారిటీతో ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిని గెలిపించాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్‌రెడ్డి, శ్రీకాంత్, రాఘవేందర్‌రెడ్డి, వినోద్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.